01ATP02F_01ATP02F.qxd 02-10-2024 PM 11:25 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 03 అక్టోబర్ 2024 పేజీలు : 04

మంత్రి నారాలోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

- విజయవాడ వరద బాధితులకు చెక్‌ను అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- దాతలు ఇచ్చిన రూ.11,28,100 మొత్తాన్ని సిఎంఆర్ఎఫ్ అందజేత
- సానుకూలంగా స్పందించిన మంత్రి నారాలోకేష్

అనంతపురం అర్బన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ని కలిశారు. విజయవాడ వరద బాధితులకు అనంతపురం నియోజకవర్గానికి సంబంధించిన దాతలు అందించిన మొత్తాన్ని చెక్ రూపంలో మంత్రి నారాలోకేష్‌కు అందజేశారు.

విజయవాడలో వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలని పిలుపుతో పలువురు దాతలు పెద్ద ఎత్తున సాయం అందించారు. ఇందులో ఏఎస్ఆర్ మండి ఎండి గురు, సిఆర్‌పి మండి ఎండి అమర్, సెవెన్ హిల్స్ మంది ఎండి శీనలు ఐదు లక్షల రూపాయలు రాజహంస బిల్డర్స్ అధినేతలు శ్రీనివాసులు, శేఖర్, సాగర్‌లు అందజేసిన మూడు లక్షల రూపాయల చెక్కుతోపాటు వైఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ఎండి శివారెడ్డి అందజేసిన 1 లక్ష, అనంతపురం ఆయిల్ మిల్లర్స్ అండ్ సప్లయర్స్ వారి అందించిన 1 లక్ష రూపాయలు చెక్కును, అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్, పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ ఫెలోషిప్ కమిటీ మెంబర్స్, టిడిపి నాయకుడు శివరాం హోటల్ యజమాని రాఘవేంద్ర చౌదరి, శ్రీ వాసని వారు అందజేసిన మొత్తం రూ.11,28,100 చెక్కును నారాలోకేష్‌కు అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవను మంత్రి లోకేష్ అభినందించారు. మరోవైపు అర్బన్ నియోజకవర్గంలోని పలు సమస్యల్ని లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా డంపింగ్ యార్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల గురించి చర్చించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పిన అన్ని అంశాలకు మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వీటిపై తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

దాతలు అందించిన మొత్తాన్ని మంత్రి లోకేష్‌కు అందజేస్తున్న దగ్గుపాటి ప్రసాద్

పెనుకొండలో ఉషాశ్రీ చరణ్‌కు ఎదురుగాలి

- వైసీపీతో కుమ్ములాటలు
- మాలగుండ్ల శంకర్‌నారాయణ, ఉషాశ్రీ చరణ్ మధ్య కోల్డ్ వార్
- పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవి కోసం తీవ్ర పోటీ
- రెండు వర్గాలైన కార్యకర్తలు

మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్

మాజీ మంత్రి శంకర్‌నారాయణ

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు సొంత పార్టీలో ఎదురుగాలి వీస్తోంది. పార్టీ కార్యకర్తలే రెండు వర్గాలు అయిపోయాయి. మాజీ మంత్రులు ఉషాశ్రీ చరణ్, మాలగుండ్ల శంకర్‌నారాయణ మధ్య అనుకున్న అంతర్గత విబేధాలే. మాజీ మంత్ర శంకర్‌నారాయణ, పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవి వైసీపీ తరపున ఆశిస్తున్నారు. ఇందులో భాగంగా మండల స్థాయిలో తన వర్గీయులతో సమావేశాలు పెట్టి మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు వ్యతిరేకంగా మాలగుండ్ల పావులు కదుపుతున్నట్లు తెలియవచ్చింది. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఇతర పార్టీ పెద్దల వద్దకు వెళ్లి నియోకవర్గ ఇన్‌చార్జ్ పదవి శంకర్‌నారాయణకే ఇవ్వాలని పార్టీ కార్యకర్తల ద్వారా ఒత్తిడి తెప్పించాలని యత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా సోమందేపల్లి, గోరంట్ల తదితర మండలాల్లో శంకర్‌నారాయణ వర్గీయులు రహస్యంగా సమావేశం నిర్వహించినట్లు తెలియవచ్చింది. ఈ విషయంలో మాజీ మంత్రి ఉషాశ్రీ కూడా తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు. అసమతి కార్యక్రమాలకు తెరలేపుతున్న వారిలో మండలానికి ఒకరిని అయినా పార్టీ రాష్ట్ర నాయకత్వం ద్వారా సస్పెండ్ చేయాలని ఉసాశ్రీ చరణ్ యోచిస్తున్నట్లు తెలియ వచ్చింది.

ఇదే సమయంలో ఒకవైపు శంకర్‌నారాయణ, మరోవైపు ఉషా శ్రీచరణ్‌లు నియోజకవర్గంలో పట్టు పోకుండా ఉండేందుకు అవకాశం దొరికినప్పుడల్లా మండలంలో పర్యటిస్తూ కార్యకర్తలను పరామర్శిస్తున్నట్లు తెలియవచ్చింది. గత ఎన్నికల్లో పెనుకొండ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా ఉషాశ్రీచరణ్ దాదాపు 34వేల పైచిలుకు ఓట్లతో ప్రస్తుత రాష్ట్ర మంత్రి సవిత చేతిలో దారుణంగా ఓడిపోయింది. రాష్ట్రంలో మైనార్టీ స్థానాల్లో వైసీపీ ఓడిపోయింది. ఇక్కడ కూడా ఓడిపోయాం అని భావించినా ఓటమి నుంచి గుణపాఠలు నేర్చుకునే స్థితిలో వైసీపీ నేతలు ఉన్నట్లు లేదు. అందుకు పెనుకొండ నియోజకవర్గమే ఉదాహరణ, వైసీపీలో ఉన్న మాజీ మంత్రులు మాడుగుల మాల గుండ్ల శంకర్‌నారాయణ, ఉషాశ్రీ చరణ్ మధ్య అంతర్గతంగా పచ్చగడ్డి వేస్తే భగ్గు మను విధంగా అంతర్గత విభేదాలు కనిపిస్తున్నాయి. ఇద్దరు నేతలు కురువ సామాజిక వర్గాం వారే. ఇద్దరూ పెనుకొండ నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ కోసం గట్టిగా పోటీపడుతున్నారు. పార్టీ అధినాయకత్వం ఉషాశ్రీ చరణ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు, పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డితో మంచి సంబంధాలు ఉన్న చిత్తూరు జిల్లాకు చెందిన పార్టీ ముఖ్యుల అండదండలు ఉషాశ్రీ చరణ్‌కు ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. పార్టీ నాయకత్వం పెనుకొండలో గ్రూపు తగాదాలు తగ్గేందుకు, పార్టీ బలోపేతం కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. మాలగుండ్ల శంకర్‌నారాయణ2014 ఎన్నికల్లో వైసీపీ తరుపున పెనుకొండ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో మళ్లీ అదే స్థానం నుంచి వైసీపీ తరపున పోటీ చేసి గెలుపొంది, రాష్ట్ర క్యాబినెట్‌లో మూడేళ్లు మంత్రి అయ్యారు. 2024 ఎన్నికల్లో అనంతపురం లోక్ సభ నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం మళ్లీ పెనుకొండ నుంచి చక్రం తిప్పాలని శంకర్‌నారాయణ యోచిస్తున ఆనరు. ఉషాశ్రీచరణ్ 2019 ఎన్నికల్లో కళ్యాణదుర్గం స్థానం నుంచి వైసీపీ తరుపున గెలుపొందారు. ఈమె కూడా శంకర్‌నారాయణ తర్వాత రెండేళ్లు రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రిగా చక్రం తిప్పింది. 2024 ఎన్నికల్లో పెనుకొండ నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి ఓడిపోయింది. ఎన్నికల తర్వాత శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలుగా పార్టీ అధిష్టాన వర్గం ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోసం శంకర్‌నారాయణ ప్రయత్నించడం చర్చనీయాంశంగా మారింది.

ఖండాంతరాలు దాటి అవార్డు తీసుకున్న

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని

- అమిలినేనికి అభినందనల వెల్లువ

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

ప్రముఖ నిర్మాణ సంస్థ అధినేత కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ప్రతిష్టాత్మకమైన అవార్డును బుధవారం అందుకోవడం విశేషం. అక్టోబర్ 2న భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఎన్నారై వెల్ఫేర్ సొసైటీ వారు యూకెలోని ప్రపంచప్రఖ్యాతి గాంచిన ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ మ్యూజియంలో అక్టోబర్ 2 బుధవారంన గ్లోబల్ ఇండియన్స్ వారికి అందించే ప్రతిష్టాత్మకమైన మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డును కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు అందుకున్నారు. యుకెలో ప్రతి సంవత్సరం గాంధీ జయంతి రోజు మహాత్మా గాంధీ లీడర్‌షిప్ అవార్డును ప్రధానం చేస్తారు. అందులోభాగంగానే బుధవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి ఈ అవార్డు అందజేశారు. ఎందరో మేధావుల మధ్యన మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డు ఎమ్మెల్యే సురేంద్రబాబు అందుకున్నారు.

ఎమ్మెల్యేగా అవార్డు రావడంతో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున ఆనరు. తన నిర్మాణ సంస్థ ద్వారా ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ మరోవైపు సేవా కార్యక్రమాలు చేస్తూ వచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యే హోదాలో కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని ఒక ఆదర్శవంతంగా అభివృద్ధి చేసి పేరు తెచ్చుకోవాలని సురేంద్రబాబు యోచిస్తున్నారు. ఇటీవల డిఎసీ స అభ్యర్థుల కోసం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి అందర్నీ ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ప్రతిష్టాత్మకమైన అవార్డు ఎమ్మెల్యేకి రావడంతో ఎమ్మెల్యేని కలవాలని ఆ నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

ఫలించని ప్రయత్నాలు..

కోటరీ కర్ణాటక బార్డర్‌కు బదిలీ

- ఎట్టకేలకు జడ్పిలో ముగిసిన బదిలీల ప్రక్రియ

బదిలీ ఉత్తర్వులు అందుకుంటున్న జడ్పి ఉద్యోగులు

అనంతపురం సిటీ, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జడ్పిలో పనపి చేస్తున్న తన కోటరీని కాపాడుకునేందుకు ఆ అధికారిని చేసిన ప్రయత్నాలు ఫలించకపోగా ఆ కోటరీ ఉద్యోగులను కర్ణాటక బార్డర్‌కు బదిలీ కావాల్సి వచ్చింది.

జిల్లా పరిషత్‌లో వివిధ విభాగాలకు సంబంధించి దాదాపు 400 మంది ఉద్యోగుల బదిలీలకు పాలవ వర్గం అనుమతి ఇచ్చింది. అయితే జడ్పిలో పని చేస్తున్న ఓ ఉన్నతాధికారిని తనకు సన్నిహితంగా ఉన్న ఉద్యోగుల బదిలీలను ఆపేందుకై బదిలీల ప్రక్రియను చివరి వరకు కొనసాగించి గందరగోళానికి దారి తీసేలా వ్యవహరించారన్న విమర్శలు వ్యక్తం అయ్యాయి. అయితే గతంలో జిల్లా పరిషత్ ప్రధాన కార్యాలయంలో సదరు అధికారినికి సన్నిహితంగా ఉంటూ పాలక వర్గాన్ని సైతం లెక్క చేయని అధికారులకు బదిలీల ప్రక్రియలో చుక్కెదురైనట్లు తెలుస్తోంది. ప్రధానంగా నలుగురు ఉద్యోగులు జడ్పిలో అన్ని తామై వ్యవహరించిపెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతూ జడ్పి నిధులను పక్కదారి పట్టించడంలో కీలకంగా వ్యవహరించారని విమర్శలు వ్యక్తం అయ్యాయి. బదిలీలు జడ్పిలోనే కొనసాగేలా అధికారిని ద్వారా లాబింగ్ చివరి వరకు సదరు నలుగురు అధికారులు చేపట్టినప్పటికీ మడకశిర, కళ్యాణదుర్గం నియోజకవరాగ్రలకు బదిలీ కాక తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది.బదిలీ పొందిన ఉద్యోగులకు గతంలోనే ఉత్తర్వులు ఆన్‌లైన్ ద్వారా అందించినప్పటికీ అధికారికంగా బుధవారం బదిలీ ఉత్తర్వుల కాపీలను అందించారు. జిల్లా వ్యాప్తంగా 40 మంది ఎంపిడిఓలు, 30 మంది ఏఓలు 42 మంది సీనియర్ అసిస్టెంట్‌లు, 107 మంది జూనియర్ అసిస్టెంట్లు, 09 మంది ల్యాబ్ అసిస్టెంట్లతోపాటు పలువురు అటెండర్లు రికార్డు అసిస్టెంట్ల బదిలీలు చేపట్టారు. ఉత్తర్వుల కాపీలు తీసుకునేందుకు వచ్చిన ఉద్యోగులతో బుధవారం జడ్పి ప్రాంగనం కిటకిటలాడింది.

రూరల్ ప్రాంతంలో కాలనీలను వరద ముంపుకు గురి కానివ్వం

- వచ్చే ఏడాది వర్షాకాలంలోపు పటిష్టమైన చర్యలు తీసుకుంటాం
- స్పష్టం చేసిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- నడిమివంక ప్రాంతాల్ని పరిశీలించిన కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యే సునీత

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపి బికె.పార్థసారథి

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి పంచాయితీలో ఉన్న కాలనీలు వరద ముంపుకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.

నడిమివంక చుట్టూ ఉన్న కాలనీలను ఆమె జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ఎంపి పార్థసారధితో కలసి పరిశీలించారు. అలాగే నడిమివంకలో పరిస్థితిని చూశారు. కాల్వలో పూడిక పేరుకుపోయి, పిచ్చి మొక్కలు పెద్ద ఎత్తున పెరిగి ఉండటాన్ని గమనించారు. గతంలో భారీ వర్షాల సమయంలో వచ్చిన వరదల కారణంగా కాలనీ వాసులు పెద్ద ఎత్తున నష్టపోయిన విషయాన్ని ఎమ్మెల్యే కలెక్టర్‌కు వివరించారు. వందలాది కుటుంబాలు సర్వం కోల్పోయాయన్నారు. మరోసారి భారీ వర్సాలు కురిస్తే ఇలాటి పరిస్థితి ఉంటుందన్నారు. అందుకే కాల్వ చుట్టూ ప్రొటెక్షన్ వాల్ నిర్మించాలని ఆమె అభ్యర్థి:చారు. దీనిని మరోసారి పూర్తి స్థాయిలో పరిశీలించి, ఎలాంటి పనులు చేపట్టాలి, అందుకు ఎంత వరకు నిధులు అవసరం అన్నది అంచనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముందుగా కాల్వలో పూడిక తీయాలని, పిచ్చి మొక్కలు తొలగిస్తే నీటి ప్రవాహానికి అడ్డంకులు ఉండవని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. 2016లో కాల్వ పూడిక తీశామని, గత ప్రభుత్వం ఏమాత్రం దీని గురించి పట్టించుకోలేదన్నారు. అందుకే గతంలో వరదలు వచ్చినప్పుడు భారీ నష్టం జరిగిందన్నారు. ఈ సారి అలాంటి పరిస్థితి రానివ్వమన్నారు. వచ్చే వర్షాకాలం లోపు పటిష్టమైన చర్యలు తీసుకుని, కాలనీల్లో నీరు రాకుండా చూస్తామని సునీత హామీ ఇచ్చారు.

అన్నార్తుల అక్షయపాత్ర!

-రూ.5 లకే రుచికర, నాణ్యమైనభోజనం
-పేదల ఆకలి తీరుస్తున్న అన్నక్యాంటీన్

పుట్టపర్తి (కలెక్టరేట్), అక్టోబర్ 02, ప్రభాతవార్త

"అన్నార్తులు అనాథలుండని
ఆ నవయుగమదెంత దూరం..
కరువంటూ..కాటకమంటూ...
కనిపించని కాలాలెప్పుడో"

అని మహాకవి దాశరథి ఆవేదన చెందారు. అయితే... ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో అన్నార్తుల పాలిట అక్షయపాత్రగా మారి నిరుపేదల ఆకలి తీరుస్తోంది అన్న క్యాంటీన్. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న మానవీయ సంక్షేమ పథకాల్లో అన్నక్యాంటీన్ ఒకటి. రూ.5లకే అక్కడ అమృతాన్ని తలపించే రుచితో భోజనం అందిస్తునా నరు. ప్రభుత్వం ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో అక్షయపాత్ర పథకంలో భాగంగా నిరుపేదల ఆకలి తీర్చడానికి ఆహార పదార్థాల తయారీలో శుభ్రత, నాణ్యత పాటిస్తున్నారు.

హోటళ్లలో రూ.100ల భోజనం...

పట్టణ ప్రాంతాల్లో చెమటోడ్చి కష్టపడే కార్మికులు, భిక్షాటన చేస్తూ రోడ్ల మీద తిరిగే వారు, ఆకలేస్తే హోటళ్ళవైపు చూడాలంటే కరెంట్ షాక్ ధరలు, ఆర్థిక స్థోమత లేక మొన్నటి దాకా అర్ధాకలితో పస్తులు పడుకునేవారు. సరిగ్గా అలాంటి సమయంలో తమిళనాడు తరహాలో 2014లో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అన్న క్యాంటీన్లను తీసుకువచ్చింది. రూ.5 లకే అన్నం పెట్టి పేదల కడుపునింపింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం అన్న క్యాంటీన్‌లపై సుముఖత చూపకపోవడంతో ఈ పథకం మరుగున పడింది. ఇప్పుడు మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిగిరి వేలాది మంది నిరుపేదల కడపునింపే అన్నక్యాంటీన్లను ఈ యేడాది ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పునరుద్ధరణ చర్యలు తీసుకున్నారు.

కార్మికులు, చిరువ్యాపారుల హర్షం

వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి విచ్చేసే కార్మికులు, నిరుపేదలు, భిక్షాటకుల కడుపునింపుతోంది పుట్టపర్తి పట్టణంలోని గణేష్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్. రుచికమైన, నాణ్యమైన భోజనం దొరకడంతో తక్కువ కాలంలో ఎక్కువ మంది పేదలు, కార్మికులు, దిన కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రూ.5కు ఒక్కటీ కూడా రాదు..

ఎన్‌టిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కిలో రెండు రూపాయల బియ్యం పథకం ఎలాగైతే ప్రారంభించారో చంద్రబాబు నాయుడు కూడా 2014లో ప్రారంభించిన రూ.5లకే భోజనం పథకం నిజంగా పేదలకు వరంగా మారింది. రూ.5లకు ఒక్కటీ కూడా రాని ఈ రోజుల్లో టిఫిన్, భోజనం అందించడమనేది అసాధ్యం. కానీ ఆ నాటి తెదేపా ప్రభుత్వం ఎంతో ఆర్థిక భారాన్ని భరించి 2014 నుండి 2019 వరకు ఈ పథకాన్ని దిగ్విజయంగా అమలు చేసింది. ఇటీవల అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించి చంద్రన్న ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైంది.

సర్వాంగ సుందరంగా అన్నక్యాంటీన్లు

చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి సర్కార్ అన్నా క్యాంటీన్‌లను శుచి శుభ్రతతో పాటు నాణ్యంగా నిర్వహిస్తున్నాయి. అంతేకాదు సర్వాంగ సుందరంగా ఈ క్యాంటీన్‌లను తీర్చిదిద్దారు. వార్డు సచివాయాలను ఖాళీ చేయించి వాటికి ప్రత్యామ్నాయ భవనాలు ఏర్పాటు చేశారు. ఫర్నీచర్, ఇతర వాటిని తీసుకువచ్చారు. ఉదయం పూరి, ఇడ్లీతో పాటు మధ్యాహ్నం, రాత్రి అన్నం, పప్పు,రసం, సాంబారు, పెరుగు, ఊరగాయ అన్నార్తులకు అందిస్తున్నారు. ఓ వైపు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో రూ.5లకే భోజనం దొరుకుతుండడం పేద, మధ్య తరగతి ప్రజలతో పాటు పుట్టపర్తి సంతకు వచ్చే ప్రజలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే చిరుద్యోగులు సైతం చాలా మంది అన్నా క్యాంటీన్‌ల వద్ద భోజనం కోసం ప్రతి రోజూ క్యూ కడుతుండడం విశేషం. అన్న క్యాలీంటన్‌లో భోజనం చాలా రుచిగా ఉంటోందని వృద్ధులు, చిరు వ్యాపారులు 'ప్రభాతవార్త'తో చెప్పారు. కూటమి ప్రభుత్వం సిఎం చంద్రబాబుకు పేదలు, అన్నార్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ స్థలం మాది...మీ కార్యాలయాన్ని ఖాళీ చేయండి...!
సంక్షేమాన్ని వీడి మతతత్వ రాజకీయాలా..?

4 ►

02ATP27_02ATP27.qxd 02-10-2024 PM 10:37 Page 1

మండల వ్యాప్తంగా ఉపాధిహామి గ్రామసభ

-ఉపాధిహామి ఏపిఓ గ్రామసభలకు డుమ్మా

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం దృశ్యం

బ్రహ్మసముద్రం అక్టోబర్ 02 ప్రభాతవార్త,

మండల వ్యాప్తంగా ఉపాధిహామి గ్రామసభలను నిర్వహించారు ఉపాధిహామి ముఖ్యఅధికారి అయిన ఏపీఓ గ్రామసభలకు హాజరుకాకుండా డుమ్మాకొట్టిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలోని చెత్తనుండి సంపదతయారి కేంద్రంలో ఎంపిడీఓ దాసానాయక్, ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ పూజ, ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు, తెదేపా క్లస్టర్ ఇన్‌చార్జ్ అంకే ఓభుశేషు టెక్నికల్ అసిస్టెంట్ అవినాష్ గ్రామసభ నిర్వహించారు. గ్రామాలలో ఉపాధిహామి పనులద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలను చర్చించి నిర్ణయాలు తీసుకొన్నారు. అనంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంను నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. మండల వ్యాప్తంగా టెక్నికల్ అసిస్టేంట్‌లు ఫీల్డ్ అసిస్టేంట్‌లతో కలిసి గ్రామ ప్రజల సమక్షంలో ఉపాధిహామిలో చేపట్టాల్సిన కార్యక్రమాలను చర్చించారు.

మండల వ్యాప్తంగా ఘనంగా గాంధీజయంతి

బ్రహ్మసముద్రం అక్టోబర్ 02 ప్రభాతవార్త,

గాంధీజికి పూలమాలవేస్తున్న ఎంపిపి,ఎంపిడీఓ

మండల వ్యాప్తంగా ఘనంగా గాంధీజయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడీఓ దాసానాయక్ సిబ్బంది ఉపాధిహామి సిబ్బందితో కలిసి జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ రాజేష్‌కుమార్ సిబ్బందితో కలిసి గాధీజి చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో గాంధీజయంతిని జరుపుకొన్నారు.

స్వచ్ఛతహి సేవా కార్యక్రమంపై షార్ట్ ఫిలిం విడుదల

శెట్టూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త

షార్ట్ ఫిల్మ్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

మన జాతిపిత మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమ స్ఫూర్తితో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మంపల్లి ఉపాధ్యాయులు నగేష్, వీరభద్ర గార్ల ఆధ్వర్యంలో చిత్రీకరించినటువంటి స్వచ్ఛభారత్ డాక్యుమెంటరీ షార్ట్ మూవీ నేడు స్థానిక శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు చైతన్య స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నివాసం వద్ద ప్రతినిధి ధర్మతేజ, ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ మండల విద్యాశాఖ అధికారి వి.శ్రీధర్, వెల్ఫేర్ ఆఫీసర్ నాగరాజు, ఇన్సినిటీ ఫౌండేషన్ అధ్యక్షులు బద్దేనాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు కేవలం విద్యార్థులకు పాఠాలు చెప్పడమే కాకుండా సమాజ సంస్కరణ చైతన్య స్ఫూర్తి నింపడంలో భాగంగా ఈ షార్ట్ ఫిలిని విడుదలచేస్తున్నట్లు దీనికి మన స్థానిక ఎమ్మెల్యే వారి కార్యక్రమాలు, ప్రజాసేవలో అంకితమైన సామాజిక స్పృహ స్ఫూర్తిగా తీసుకొని తమవంతు కర్తవ్యంగా విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ నాయకులు బిసి తమ్మప్ప, బి.ఎర్రిస్వామి, ఈరన్న, తూమాటి శ్రీనివాసులు, కళాసమితి అధ్యక్షులు ఎర్రిస్వామి, ఫణిరాజ్, షాషావలి, విష్ణు, ప్రసాద్, లక్ష్మణ్, శ్రీధర్ ఇతర ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి

కంబదూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి గుద్దెళ్ల నాగరాజు అధికారులతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ.. బాపు నడిచిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. అనంతరం శుక్రవారం నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోవిందు, రామస్వామి, అడ్మినిస్ట్రేషన్ అధికారి ఆంజినేయులు, పంచాయితీ కార్యదర ఇశ రాఘవేంద్ర, భాస్కర్‌రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కేటిఎస్‌లో స్వచ్ఛత హీ సేవా దినోత్సవం

స్వచ్ఛత హీ సేవా దినోత్సవం నిర్వహిస్తున్న విద్యార్థులు

రాయదుర్గం రూరల్, అక్టోబర్ 02 ప్రభాతవార్త:

పట్టణ సమీపంలోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం గాంధీజీ జయంతి సందర్భంగా గత నెల ప్రారంభమైన స్వచ్ఛతా హి సేవా ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీఓలు మాట్లాడుతూ గాంధీజీ పరిశుభ్రతకు చాలా ప్రాధాన్యం ఇచ్చారని, గాంధీజీ చేపట్టిన శాంతి, అహింస, సత్య మార్గాలను విద్యార్థిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం ఉద్దేశాలను అర్థం చేసుకొని వాలంటీర్లు సెప్టెంబర్ 17 నుంచి నేటి వరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిరాఘాటంగా చేయడం అభినందనీయమని, ఇంతటితో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు ఆపకుండా సంవత్సరం పొడుగునా చేస్తూ ఉండడం బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వచ్ఛ తా హి సేవా కార్యక్రమాల్లో చాలా చురుకుగా పాల్గొన్న వాలంటీర్లకు మెమొంటోలను బహుకరించారు. అనంతరం వాలంటీర్లు వైయస్ఆర్‌సి సర్కిల్ దగ్గర ప్లాస్టిక్ వ్యర్థాలను తీసి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం చేశారు. ఇదే రోజు భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకులు ప్రసాద్, దొడ్డనాగప్పలఉ మరియు విద్యార్థినీ, విద్యార్థులు రామకృష్ణ, వృద్ధాశమాన్ని సందర్శించి అక్కడి వృద్ధులకు న్యూట్రిషన్ ఫూట్స్ అందించే నెల రోజుల కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో భాగంగా వృద్ధులకి పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాల్లో కళాశాల ఎన్సిసి సీటిఓ కిరణ్ జక్కల, రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు బాబు, అధ్యాపకులు గురుమూర్తి ప్రసాద్, పాల్రాజ్ గోవర్ధన్, వినోద్, ప్రశాంత్, రఘు, రికార్డ్ అసిస్టెంట్ అస్లాంలతో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి.నారాయణ, జి.కోదండరాములు, దొడ్డ నాగప్ప, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడెట్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

జాతిపితకు ఘన నివాళులు..

డి.హీరేహాళ్, అక్టోబర్ 02 ప్రభాతవార్త:

మహాత్మా గాంధి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం...

జాతిపిత మహాత్మా గాంధి 155వ జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతిపిత చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని పీహెచ్స్ ఆవరణలో వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, ప్రజా ప్రతినిధులు నాగల్లి రాజు, ఎన్.పుష్పావతి, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రంగనాథ్ సిబ్బంది మహాత్మాగాంధి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి జాతిపిత దేశానికిఅందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. మండలంలోని 16పంచాయితీల్లోసర్పంచులు,కార్యదర్శులు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది, ఇతర ప్రజా ప్రతినిధులు జాతిపిత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

పనులు గుర్తింపుకు గ్రామసభలు....

డి.హీరేహాళ్, అక్టోబర్ 02 ప్రభాతవార్త:

సోమలాపురం గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపిటిసి...

మహాత్మా గాంధి జయంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనుల గుర్తింపుకు గ్రామసభలు నిర్వహించడం జరిగింది. బుధవారం డి.హీరేహాళ్ మండలంలోని 16పంచాయితీల్లో సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, ఎంపిటిసిలు గుర్తించవలసిన పనులు గురించి చర్చించడానికి గ్రామ సభలను ఏర్పాటు చేశారు. సోమలాపురం గ్రామసభకు ముఖ్యఅతిథిగా ఎంపిటిసి మొండి మల్లికార్జున హాజరై గ్రామ కార్యదర్శి రోజును విచారించి గుర్తించవలసిన పనుల వివరాలు తెలుసుకుని సభకు హాజరైన ఉపాధి కూలీలకు తెలిపారు. మల్లప్పనగుడి గ్రామ పంచాయితీలో సర్పంచ్ రుద్రేశ్, కార్యదర్శి హైమావతి గ్రామసభను ఏర్పాటు చేసి ఉపాధి కూలీలకు పనుల వివరాలు తెలిపారు. ఆయా గ్రామసభల్లో ఉపాధి హామీ ఏపిఓ, టిఏలు, సచివాలయం, వ్యవసాయ శాఖ ఎంపిఈఓలు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి

రాయదుర్గం రూరల్, అక్టోబర్ 02 ప్రభాతవార్త:

పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో, పోలీస్‌స్టేషన్, ఐసిడీయస్ కార్యాలయంలో, తహిసీల్దార్ కార్యాలయంలో, జాతి పిత మహాత్మ గాంధీ జయంతిని బుధవారం మండలస్థాయి అదికారుల అద్వర్యంలో ఘనంగా నిర్వహించుకొన్నారు. ఈ సందర్భంగా 155వ మహాత్మ గాంధీ జయంతిని అయా కార్యాలయలలో గాంధీజీ చిత్రాపటానికి పూల మాల వేసిఘనంగా నివళులు అర్పించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ రంగనాయకులు మాట్లాడుతూ గాందీజీ కలలుకన్న స్వారజ్యాన్ని అమలు చేయడమే ప్రాథమ కర్థవ్యం అన్నారు. ఈ కార్యక్రమాంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మర నీయం...

మహాత్మాగాంధీ నినాదంతో స్వచ్ భారత్ మిషన్..

సామాజిక కార్యకర్త రాయదుర్గం బిఎం.నాదల్

రాయదుర్గం రూరల్, అక్టోబర్ 02 ప్రభాతవార్త:

గాంధి విగ్రహానికి పూలమాలలు వేసినివాళులు అర్పిస్తున్న బిఎం.నాదల్

అక్టోబర్ 2న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మన జాతిపిత శ్రీ మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ జయంతి మరియు స్వాతంత్ర సమరయోధులు శ్రీ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా రాయదుర్గం సామాజిక కార్యకర్త బిఎం.నాదల్ ఆధ్వర్యంలో గుజరాత్ గాంధీనగర్‌లోని సబర్మతి ఆశ్రమం నందు ఘనంగా జాతిపిత శ్రీ మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ జయంతి మరియు గొప్ప స్వాతంత్ర యోధుడు మన శ్రీలాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త బిఎం.నాదల్ మాట్లాడుతూ మహాత్మా గాంధి నినాదంతో స్వచ్ భారత్ మిషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు ప్రజలు నిరంతరం నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి మహా వృక్షాలుగా చేసి ప్లాస్టిక్‌ని వాడకుండా వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించేలా చర్యలు తీసుకోవాలి, పరిసరాలు పరిశుభ్రతను కాపాడుకోవడం మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడం, స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకోవాలని ఆవశ్యక్త ఉందని తెలిపారు. మన దేశ పౌరులను భాగస్వాములుగా చేయడమే కాకుండా స్వచ్ఛతా కార్యక్రమాల్లో వారిని చురుగ్గా పాల్గొనే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే గాంధీజీకి మనమిచ్చిన నిజమైన నివాళి అనని ఆయన తెలియజేశారు.

టిడిపి-బిగ్‌న్యూస్ ఆధ్వర్యంలో ఆకట్టుకున్న ఉచిత మెగా వైద్యశిబిరం

-మెడికల్ క్యాంపును ప్రారంభోత్సవం చేసిన దేవినేని ధర్మతేజ

కళ్యాణదుర్గం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మెడికల్ క్యాంపును ప్రారంభోత్సవం చేస్తున్న టిడిపి నేత దేవినేని ధర్మతేజ

స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర బాబు, బిగ్‌టివి, కేర్ అండ్ క్యూర్ అసుపత్రి సంయుక్తంగా స్థానిక మార్కెట్ కమిటీ అవరణలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు రోగులకు అకట్టుకుంది. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపును తెలుగుదేశం పార్టీ నేత దేవినేని ధర్మతేజ, సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జునలు మెడికల్ క్యాంపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసారు. అనంతరం కేర్ అండ్ క్యూర్ అసుపత్రి నిర్వాహకులు డాక్టర్ అభిషేక్‌రెడ్డి అధ్వర్యంలోని వైద్య బృందం రోగులకు మదుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించి చికిత్సల కోసం వైద్యుల వద్దకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా అయా విభాగాలలోని వైద్యులు రోగులను పరీక్షించి మందులను అందజేసారు. ఈ సందర్భంగా పలువురు రోగులు, పట్టణ ప్రముఖులు మాట్లాడుతూ మారుమూల కళ్యాణదుర్గం పట్టణంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితం అందజేయడం రోగులకు ఎంతో సౌకర్యంగా ఉందని పేర్కొన్నారు.

రోగులకు చికిత్స చేస్తున్న దృశ్యం →

ఎర్రగుడి తగ్గపర్తి గ్రామాల్లో చెత్త నుంచి సంపద నిర్మించిన షెడ్డును ప్రారంభం

బెలుగుప్ప, అక్టోబర్ 2 ప్రభాతవార్త

గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలో ఎర్రగుడి, తగ్గపర్తి గ్రామాల్లో చెత్త నుంచి సంపదను నిర్మించిన షెడ్లను పంచాయితీ సర్పంచు పి.ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. 2024 సంవత్సరం ముగింపులో షెడ్లను నిర్మించడం వల్ల గ్రామంలోని చెత్తను తీసుకొచ్చి స్వచ్ఛభారత్ కార్మికులు సంపదను సృష్టించాలని వారికి తెలియజేశారు. స్వచ్ఛభారత్ కార్మికులకు డ్రస్‌లు అందజేశారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తగ్గపర్తి సర్పంచు మౌనిక, వెంకటనాయుడు, బి.లక్ష్మినారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు స్వచ్ఛభారత్ కార్మికులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

బెలుగుప్ప, అక్టోబర్ 2 ప్రభాతవార్త

గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలను పూర్వ విద్యార్థులు (1988-89) నిర్వహించారు. ఈ వేడుకలలో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. మన జాతిపిత మహాత్మా గాంధీ మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి అహింస, సహనం, సత్యగ్రహం వంటి సిద్దాంతాలను పాటించడం వల్ల మన భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్దించిందని ప్రపంచంలో ఈ సిద్దాంతాల ద్వారా ఎన్నో దేశాలు కూడా స్వాతంత్ర్యం సంపాదించుకున్నాయని తెలిపారు. అందులో భాగంగా సన్‌రైజర్స్ పాఠశాలలో సైతం గాంధీ చిత్రపటానికి కరస్పాండెంట్ మారెన్న పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు గాంధీ వేషధారణతో రావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మల్లికార్జున, కిష్టయ్య, రుద్రమణి, దుర్గన్న, రామలింగ, శివ, పరతప్ప, అమీర్, మృత్యుంజయ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చిక్కనేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

కణేకల్లు, అక్టోబర్ 02 ప్రభాతవార్త:

స్వామివారికి ప్రత్యేక పూజలు అవ్వ వెంకటేశులు ఫ్యామిలీ

మండల కేంద్రంలోని కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం దాత(సప్తగిరి హోటల్)అవ్వ వెంకటేశులు, ఫ్యామిలీ వారి కుటుంబ సభ్యులు స్వామి వారికి ఉదయాన్నే గంగ పూజ, రుద్రాభిషేకం, బస్మాభిషేకం మంత్రపుష్పం, గంగ పూజ, పంచామృతాభిషేకాలు తదితరులు పూజలు నిర్వహించినట్లు ఆయన అర్చకులు వీరేష్ స్వామి తెలిపారు. మధ్యాహ్నం వందలాది మంది భక్తాదులకు అన్న నైవేద్యాన్ని ప్రసాదంగా వడ్డించారు. సందర్భంగా వందల మంది భక్తాదులు స్వామి వారినీ దర్శించుకుని ప్రసాదం స్వీకరించారు.

బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారమే మన కర్తవ్యం.

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి...

కళ్యాణదుర్గం రూరల్, అక్టోబర్ 02 ప్రభాతవార్త:

గాంధీజీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఉన్నం, నాయకులు

కళ్యాణదుర్గం కేంద్రంలో ఉన్నం క్యాంపు కార్యాలయంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కళ్యాణదుర్గం మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయచౌదరి. అనంతరం ఆయన మాట్లాడుతూ బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారమే మన కర్తవ్యమని, స్వాతంత్ర పోరాటంలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ అనుసరించిన శాంతి, అహింస, నేటికి అనుసరణీయమైనవని పేర్కొన్నారు. గాంధీ ప్రపంచానికి మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జిపి.నారాయణ, మాజీ కౌన్సిలర్ చంద్ర, టిడిపి సీనియర్ నాయకులు గొల్ల గోపాల్‌యాదవ్, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గుద్దెళ్ల హరి, టిడిపి సీనియర్ నాయకులు పాపంపల్లి పోస్ట్ పాలన్న, పాలబండన్న రామన్న, గడ్డం రామాంజినేయులు, దొడగట్ట కొండన్న, బోయలపల్లి బొజ్జన్న, కిషోర్, మాజీ ఎంపటిసి హరికృష్ణ, మాజీ ఎంపిటిసి నరసింహ, బేల్దారి రామాంజినేయులు, మాజీ డీలర్ రామాంజినేయులు, దసరి గోపి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కెఎస్‌సిసి చర్చి వారోత్సవం

గుమ్మఘట్ట, అక్టోబర్ 02 ప్రభాతవార్త:

మాట్లాడుతున్న ఫాస్టర్లు

రాయదుర్గం పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలో గత కింగ్ ఆఫ్ షాలేమ్ క్రైస్ట్ చర్చినందు బుధవారం కెఎస్‌సిసి చర్చి వారోత్సవం సందర్భంగా సంఘ క్షేమాభివృద్ధి సదస్సు దైవాజనులు పాస్టర్ జె.కిరణ్‌కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్రంలోని మాన్వి, రాయచూర్ నుండి వచ్చిన పాస్టర్ జి.ఇమ్మానుయేల్ మాట్లాడుతూ ఎన్ని శ్రమలు వచ్చినా నీ భక్తిని విడచి పెట్టకు, సహోదరుల ఐక్యతలో దాగివఉన్న మేలు అను అంశములను బోధించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సెహెమ్యా నాగరాజు, రాయదుర్గం నియోజకవర్గం పాస్టర్స్ మరియు చర్చి అభివృద్ధి మండలి సభ్యులు రాజశేఖర్, రామాంజి, మురళి, రాజన్న, చిన్న బాబు, గోపిచంద్, పట్టణ క్రైస్తవులు పాల్గొన్నారు.

మహాత్ముని ఆశయాలను కొనసాగిద్దాం స్వచ్ఛతహిసేవా ద్వారా పరిశుభ్రత పాటిద్దాం

తెలుగుదేశం పార్టీ నేత దేవినేని ధర్మతేజ

కళ్యాణదుర్గం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

గాంధీ జయంతి సందర్భంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛతహిసేవా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మహాత్ముని అశయాలను కొనసాగించేందుకు ప్రతి పౌరుడు ముందుకు సాగాలని, మహాత్ముని జ్ఞాపకార్థంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛత హిసేవా కార్యక్రమాల ద్వారా పారిశుద్ధ్యాన్ని అమలు చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలుగుదేశం నేత దేవినేని ధర్మతేజ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాందీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధాన కూడలి టీ సర్కిల్‌లో మున్సిపల్ కమీషనర్ వంశీకృష్ణభార్గవ్ అధ్వర్యంలో స్వచ్ఛతహిసేవా ప్రతిజ్ఞ చేయించి టీ సర్కిల్ నుండి పురవీథుల్లో మున్సిపల్ కార్మికులతో కలసి రహదారులను ఊడ్చి శుభ్రం చేసారు.

బళ్లారి రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో :- జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్‌లో మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల ఎర్రిస్వామి, వీరయ్యచౌదరి, తిమ్మప్ప దాదాఖలందర్, ఉద్దీప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అర్యవైశ్య సంఘం అధ్వర లో :- స్థానిక అర్యవైశ్య సంఘం అధ్వర్యంలో అధ్యక్షులు జయం విశ్వనాథ్, కార్తిక్‌ల అధ్వర్యంలో అర్యవైశ్యులు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాసంఘాల అధ్వర్యంలో :- బళ్లారి రహదారిలో ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి వివిధ ప్రజాసంఘాల అధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్‌జిఓ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ, వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిశోర్‌కుమార్, ఎపియుడబ్ల్యుజె జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షులు లింగప్రసాద్, వెటర్నరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, ఎస్.సి,ఎస్.టి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వార్డన్ నాగరాజు తదితరులు మాట్లాడుతూ అహింసాయుధంతో దేశానికి స్వాతం త్ర్యాన్ని సాధించి, ప్రజలకు స్వేచ్ఛను అందజేసారని, మహాత్ముని అశయాలను కొనసాగించేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు వెంకటరమణ, రోజ్‌లీ రాజేష్:హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య నాటిక ప్రదర్శన.

పట్టపర్తి రూరల్ అక్టోబర్ 02 ప్రభాతవార్త

నాటికలోని ఒక సన్నివేశం.

ప్రముఖ ఆధ్యాత్మికైంద్రమైన ప్రశాంతినిలయంలో పవిత్ర పర్తియాత్రగా పాలమూరు, మహ బూబ్ నగర్ జల్లాకు చెందిన 2000 మందికి పైగా భక్తులు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయియూత్ మరియు బాలవికాస్ పిల్లలు దంతవేదాంతం అనే నృత్యనాటికను ప్రదర్శించారు. సమాజంలో చేతులు మరియు అడవిలో తలదూర్చండి అనే భగవాన్ యొక్క లోతైన బోధన చుట్టూ ఉన్న ఈ ప్రదర్శనలో ఒక పాలకుడు తన రాజ్య సంక్షేమం కోసం వివేకంతో మరియు నిస్వార్థంతో ఎలా ప్రవర్తించాలో అందంగా చిత్రీకరించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది సాయిభక్తులతో పాటు సాయి విద్యార్థులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

దసరా సందర్భంగా ప్రత్యేకంగా 100 బస్సు సర్వీసులు

- టి మధుసూధన్ జిల్లా డిసిటిఓ

పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 02 ప్రభాతవార్త

దసరా పండుగను పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాల నుండి వివిధ ప్రాంతతాలకు 100 బ

03ATP02_03ATP02.qxd 02-10-2024 PM 11:12 Page 1

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

గాంధీ విగ్రహానికి నివాలులు అర్పిస్తున్న లియాఫి నేతలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న లియాఫి సీనియర్ నాయకులు

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

భారతీయ జీవిత భీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫీ 2924/2000)60వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు అనంతపురంలోని ఎల్ఐసి కార్యాలయం 1లో ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఏజెంట్ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లియాఫి జెండాను సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీమధుబాబు ఎగురవేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏజెంట్లను ఉద్దేశించి శ్రీ మధుబాబు మాట్లాడుతూ.. భారతదేశంలోనే ఇన్సూ రెన్స్ రంగంలో ఎల్ఐసి అగ్రగామి సమస్తగా ఉండడానికి ఏజెంట్లు ఆఫీస్ సిబ్బంది ముఖ్య కారణమని కొనియా+డారు. ఐఆర్‌డిఏ ఆధ్వర్యంలో త్వరలో ఇన్సురెన్స్ రంగం లో అనేక మార్పులు వస్తున్నాయని వాటిని ధీటుగా ఎదుర్కోవడానికి ఏజెంట్లు సిద్ధంగా ఉండాలని తెలియజేశారు. ఏజెంట్లు యొక్క సమస్యలనే కాకుండా ప్రజల సమస్యలపైన కూడా లియాఫి స్పందిస్తుందని అందుకు ఉదాహరణగా గత నెలలో విజయవాడలో వరదలు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద నాలుగు లక్షలు రూపాయలు ఇవ్వడం చాలా హర్షించ దగ్గ విషయమని తెలిపారు. భారతదేశంలో మొత్తం 15 లక్షల మంది ఏజెంట్లు ఆఫీస్ సిబ్బంది పాలసీ దారులకు మెరుగైన సేవలు అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.

అనంతరం గాంధీ జయంతి సందర్భంగా టవర్‌క్లాక్ దగ్గర ఉన్నటువంటి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ నందీశ్వర్, ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు సూరిబాబు, లియాఫీ కడప డివిజన్ గౌరవాధ్యక్షులు ఎస్.తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి కె.వెంకటేషులు, కోశాధికారి బి.మల్లికార్జునయ్య, బ్రాంచ్ 182 నాయకులు బాలంభాస్కర్, బాలకృష్ణ, వెంకటేష్‌నాయుడు, ఆదినారాయణ, యాహియబాబు, శ్రీనివాసులు, తదితర ఏజెంట్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో ఘనంగా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ - ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో పెద్ద ఎత్తున పాల్గొన్న టిడిపి శ్రేణులు - ఐదేళ్ల తర్వాత రాష్ట్రంలో స్వాతంత్రం కనిపిస్తోంది.. వెంకట శివుడు యాదవ్

గాంధీకి నివాళులు అర్పిస్తున్న టిడిపి నేతలు

అనంతపురం అర్బన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలతో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ వేడుకల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ హాజరు కాగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీజీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాల్ని గుర్తు చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు గంగారామ్, మాజీ గాండ్ల కార్పోరేషన్ చైర్మన్ విశాలాక్షి , పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి,జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహా, టిఎన్‌టియుసి రాష్ట్రప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, తెలుగు యువత జిల్లాప్రధాన కార్యదర్శి సుధాకర్ యా దవ్, తెలుగు యువత నాయకుడు నెట్టెం బాలకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు నారాయణస్వామి యాదవ్, మణికంత బాబు, నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు వెంకటేశ్వ రరెడ్డి, కురుబ నారాయణ స్వామి, దిష్ ప్రకాష్, నాగభూ షణ, వెంకటరాముడు, రమేష్‌బాబు, హేమంత్, గురు, భవాని, టిడిపి నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

అందులైన తల్లిదండ్రులు

- అరుదైన సమస్యతో చిన్నారి.. ప్రాణాలు కాపాడిన కిమ్స్ సవేరా వైద్యులు

చికిత్స పొందిన చిన్నారి తో తల్లి దండ్రులు

అనంతపురం సిటీ, అక్టోబర్ 2 ప్రభాతవార్త

అందులైన తల్లిదండ్రులు అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి సమస్యను ఆలస్యంగా గుర్తించినప్పటికీ కిమ్స్ సవేరా వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించి చిన్నారికి పున:జన్మను అందించారు. కిమ్స్ సవేరా కన్సల్టెంట్ పీడియాట్రీషన్ డాక్టర్ మహేష్ తెలిపిన వివరాలు మేరకు పూర్తిగా అంధుడైన తండ్రి 50 శాతానికిపైగా అంధత్వం ఉన్న తల్లికి పుట్టిన చిన్నారి ఆయాసంతో ఉండటాన్ని గుర్తించలేకపోయారు. మూడున్నర నెలల తర్వాత పాలుకూడా తాగలేని పరిస్థితికి చిన్నారి చేరుకోవడం ఆయాస శబ్దాలు వినిపించడంతో బంధువుల సహాయంతో సమస్యను గుర్తించి కిమ్ స్ సవేరాకు చికిత్స నిమిత్తమై చిన్నారని తీసుకొచ్చారు. చిన్నారికి చికిత్సను ప్రారంభించిన కిమ్స్ సవేరా వైద్యులు పుట్టుకతోనే పొట్టలో ఉండాల్సిన కొన్ని ముఖ్యమైన అవయవాలు ఊపిరి తిత్తుల స్థానంలో ఏర్పడి ఉండటం, వాటిలో కాలేయం, ప్లీహం కొంత మేర పేగులు ఉండటంతో ఊపిరి తిత్తులకు తగినంత స్థలం దొరకక అవి భాగాకుంచించుకుపోయి చిన్నారి బరువు పెరగకుండా విపరీతమైన ఆయాసంతో ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. తల్లిదండ్రులు ఇద్దరు అందులు కావడం బంధువులు కూడా అప్పుడప్పుడు వచ్చి వెళ్తుం డటంతో సమస్యను గుర్తించ లేకపోయారన్నారు. చిన్నారిని ఆసుపత్రికి తీసుకురాగానే వెంటి లేటర్‌పై పెట్టి మెరుగైన వైద్య పరీక్షలు చేసి డాక్టర్ మనోహర్ గాంధీ, డాక్టర్ గిరిధర్‌ల సహకారంతో శస్త్రచికిత్సలు నిర్వహించి అవయవాలన్నింటినీ అవి ఉండాల్సిన స్థానాల్లోపెట్టి మూసివే యడం జరిగిందన్నారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి నిలకడగా ఉందని, అయితే మరో రెండు మూడేళ్లపాటు జాగ్రత్తగా పరిశీ లించాల్సి ఉంటుందన్నారు. పుట్టిన వెంటనే సరైన పరీక్షలను నిర్వహించుకోవాలని ఇలాంటి సమస్యలు అరుదుగా వస్తుంటాయని డాక్టర్ మహేష్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్‌డిఓ మహేష్

ఎమ్మెల్యేపు పుష్పగుచ్ఛాలను అందజేస్తున్న ఆర్‌డిఓ మహేష్

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం ఆర్‌డిఓగా బాధ్యతలు తీసుకున్న మహేష్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌ను అనంతపురంలోని వారి నివాసంలో గౌరవపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.

ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలు

గాంధీ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా మాజీ సైనికులు బుధవారం హెచ్ఎల్‌సి కాలనీలోని మాజీ సైనికుల కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను కెప్టెన్‌షేకన్న ఆధ్వ ర్యంలో జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు హాజరై మాజీ సైనికులకు జాతిపిత మహాత్మాగాంధీ గురించి, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జీవన విధానాలు, వారు చేసిన త్యాగాల గురించి వివరించడం జరిగింది. వికే రంగారెడ్డి వారి గొప్పతనాన్ని కీర్తించారు. తదు పరి వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి జా తీయ గీతంతో సభను ముగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల జిల్లా ప్రధాన కార్యదర్శి పట్నం ఉమామహేశ్వరరావు, ట్రెజరర్ తిమ్మారెడ్డి, తల మర్ల కృష్ణ, బషీర్ అహ్మద్, గొల్ల ఈశ్వరయ్య, అమర్‌నాథ్ లాల్, బిఏ హుస్సేన్, పెంచలయ్య, బాలస్వామి, సిద్దన్న, రామాంజినేయులు, నరసింహులు, ఖాజా మొహిద్దీన్, వహాబ్, అబ్దుల్‌రజాక్, హుస్సేన్‌బాషా, నోబుల్ ప్రభుదాస్, వై.ప్రసాద్, అబుసలెహా, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

గాంధీ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఏపిఎస్ఏపిఈ అసోషియేసన్ ఆ ధ్వర్యంలో అనంతపురం జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోషియేషన్ పూలమా లలు వేసి టవర్‌క్లాక్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో, సమ సమాజ స్తాపనలో మహాత్మా గాంధీ అహింసవాదిగా భారతజాతి మొత్తాన్ని ఏకం చేసి ఉద్యమాన్ని ముందుకు నడపాలని వారి ఆశయాలను కొనసా గిస్తామని నినాదాలు చేస్తూ ఏపిఎస్ఏపిఈ అసోషి యేషన్ అధ్యక్షులు ఎన్.కేశ వమూర్తి, ప్రధాన కార్య దర్శి కే.శ్రీనివాసులు మిగతా వ్యాయామ ఉపాధ్యా యులు, నరసిం హారెడ్డి, ప్రభాకర్ బయ్యారెడ్డి, ఆంజినేయులు, నిరంజన్‌రెడ్డి మొదలగు వారు నివాళులు అర్పించారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

శింగనమల, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని టవర్‌క్లాక్ వద్ద బుధవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ సభ్యులు, సర్పంచులు కలిసి మహాత్మా గాంధీ విగ్రహ్మానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి దేగల కృష్ణ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి ఇస్మాయిల్ ఆజాద్, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, టిడిపి నాయకులు గుర్రం లక్ష్మినారాయణ, డీలర్ చెన్నయ్య, నిట్టూరు శివాజీ, ఓంకార్‌రెడ్డి, కోయగూర పెద్దన్న, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

- ప్రజా దర్బార్లలో విద్యశాఖ మంత్రిని కోరిన జేఏసి నేత

విద్యా శాఖ మంత్రితో జేఏసి ఉమ్మడి జిల్లా చైర్మన్ కె.విజయ్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రతినెలా ఒకటవ తేదిన వేతనాలు చెల్లించే విధంగా బడ్జెట్‌ను జిల్లాలకు విడుదల చేయాలని ఉద్యోగు ల సమగ్ర శిక్ష ఉద్యోగుల, జేఏసి ఉమ్మ డి అనంతపురం జిల్లా చైర్మన్ కె.విజ య్ బుధవారం విజయవాడలో ప్రజా దర్బార్‌లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి కోరారు. కెజిబివిలో ఇంట ర్‌లో గ్రూప్ మార్చడం వల్ల ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 9 మంది పిజిటిలు ఉద్యోగాలు కల్పోయారన్నారు. వారందరిని ఎక్కడో ఒక చోట సర్దు బాటు చేయాలని కోరారు. వెంటనే మంత్రి స్పందించి న్యాయం చేస్తామన్నారు.

ఎపిటిఎఫ్ 20వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేద్దాం రండి

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) 80 వసంతాలు పూర్తిచేసుకుని 20వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహా సభలు ఈ నెల 6, 7, 8 తేదీలలో విజయనగ రంలో అట్టహాసంగా జరగనున్నాయి. సమాజ శ్రేయస్సు, విద్యా ప్రగతి, ఉపాధ్యాయ సంక్షేమ లక్ష్యాలు గత 80 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ సమ సమాజ స్థాపనలో ఎనలేని కృషి చేస్తున్నటువంటి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) 80 సంవత్సరాలు ఓక్ జూబ్లీ వేడుకలు నిర్వహించు కుంటున్న సందర్భంగా మేధావులు, విద్యావంతులు, సామాజిక ప్రజా కళాకారులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అనంతపురం జిల్లా అన్ని మండలాల ఏపిటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు హాజరై చారిత్రక నైపధ్యమున్న సంఘం చారిత్రక రాష్ట్ర మహా సభలు విజయవంతం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాసరెడి ,డ శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ ప్రదాన కార్యదర్శి కుళశేఖర్‌రెడ్డితోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకట సుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

దళిత రాముడు ఆత్మహత్యకు వడ్డీ వ్యాపారస్తులే కారణం

- పేదలను జలగల్లా పీడిస్తున్న అధిక వడ్డీలు.. సాకే హరి

మృతదేహాన్ని పరిశీలిస్తున్న సాకే హరి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

పేదరికంతో కృంగిపోతున్న పేదలపై అధిక వడ్డీ వ్యాపారస్తుల అరాచకాలు పెరిగిపోతూన్నయని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండి పడ్డారు. బుధవారం బుక్కరాయసముద్రం మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన దళిత రాముడు(50) అధిక వడ్డీ వ్యాపారస్తుల వేదింపులు భరించలేక ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలుసుకుని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులతో వాళ్లు విషయాలు తెలుసుకుని వారిఇక అండగా ఉంటామని ధైర్యంచెప్పారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. దళిత రాముడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడానికి పూర్తి కారణం అదే గ్రామానికి చెందిన రహంతుల్లా కారణమన్నారు. మృతునికి అవసరానికి కొంత డబ్బు అందజేసి దానికి మూడింతలు వడ్డీ ముట్టపెట్టి కట్టాలని డిమాండ్ చేశారన్నారు. మృతుడు రాముడుకు మంజూరు చేసిన ఇంటిని సైతం దౌర్జన్యంగా, బెదిరించి స్వాధీనం చేసుకున్నట్లు భార్య నాగమ్మ కుమారుడు రాజేష్ తెలిపారన్నారు.రహంతుల్లా డబ్బులు ఇచ్చి తన ఇంటిలో జీతం ఉంచుకొని బర్రెలు కాయిస్తూ వెట్టి చాకిరి కూడా రెండేళ్లుగా చేయించుకుంటున్నట్లు తెలిసిందన్నారు.

డీసీవోకు జాయింట్ సెక్రెటరీగా పదోన్నతి

పదోన్నతిపై విజయవాడ రాష్ట్ర కార్యాలయానికి బదిలీ - నూతన డీసీవో (ఎఫ్ఏసీ)గా ఉదయశ్రీకి బాధ్యతలు అప్పగింత - ఉత్తర్వులు జారీ చేసిన సెక్రెటరీ వి.ప్రసన్న వెంకటేష్

ఏ.మురళీకృష్ణ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

.డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి అనంతపురం జిల్లా కో-ఆర్డినేటర్ ఏ.మురళీకృష్ణకు జాయింట్ సెక్రెటరీగా పదోన్నతి కల్పిస్తూ సెక్రెటరీ వి.ప్రసన్న వెంకటేష్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీసీవో అనంతపురం జిల్లాకు చెందిన వారే. ఆయన 2019 నవంబర్ 4న తూర్పు గోదావరి జిల్లా డీసీవోగా మొదటి సారి ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత 2023 జూలైలో అనంతపురం జిల్లాకు బదిలీపై వచ్చారు. ఆయన విధి నిర్వహణలో బాగా పని చేస్తున్నారని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గుర్తించి రెండు సార్లు ఉత్తమ డీసీవోగా అవార్డును అందజేశారు. అలాగే అనంతపురం జిల్లా కలెక్టర్ కూడా గుర్తించి పలు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వాటిని కూడా బాగా నిర్వర్తించి ప్రశంసలు అందుకున్నారు. ఆయన తన సొంత జిల్లా ఉమ్మడి అనంతపురం జిల్లాలో పనిచేసిన 16 నెలల అనుభవం తనకు భవిష్యత్తులో బాగా ఉపయోగపడుతుందన్నారు. తనకు రెండు జిల్లాల కలెక్టర్లు, ఇతర శాఖల జిల్లా అధికారులు, ప్రిన్సిపాల్స్, సిబ్బంది, సంఘాల నాయకులు, పాత్రికేయులు అంతా బాగా సహకరించారని, అందుకు ఆయన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. తన సేవలను రాష్ట్ర వ్యాప్తంగా అందించడానికి అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని, రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యా, భోజనం, వసతులు కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. తాను ఈనెల 3వ తేదీ రిలీవ్ అయి, 4వ తేదీ రాష్ట్ర కార్యాలయంలో జాయింట్ సెక్రెటరీగా బాధ్యతలు స్వీకరిస్తానని తెలిపారు. డీసీవోకు జాయింట్ సెక్రెటరీగా పదోన్నతి వచ్చిన విషయం తెలుసుకున్న అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియ జేశారు.

డీసీవో (ఎఫ్ఏసీ)గా ఉదయశ్రీకి బాధ్యతలు అప్పగింత : డీసీవో జాయింట్ సెక్రెటరీగా పదోన్నతిపై రాష్ట్ర కార్యాలయానికి బదిలీపై వెళ్లినందుకు కురుకుంట జూనియర్ కళాశాల గ్రేడ్-1 ప్రిన్సిపాల్ ఉదయశ్రీకి డీసీవో (ఎఫ్ఏసీ) బాధ్యతలు అప్పగిస్తూ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. డీసీవోగా ఈనెల 3వ తేదీ బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త ప్రతినిధి

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి అక్టోబర్ 2 సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి దేవి కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం శాంతి మార్గాన్ని ఎన్నుకొని పోరాటంచేశారని అహింసనే ఆయుధంగా మలుచుకొన్నాడని మన మందరం కూడా శాంతి మార్గాన్ని పాటించితే సమాజంలో శాంతియుత మైన వాతావరణం నెలకొని దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహరరావు, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, సూపరిం టెండెంట్స్ విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గాంధేయ మార్గమే మనందరికీ శిరోధార్యం

గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

సత్యం, శాంతి, అహింస, సత్యగ్రహ సిద్ధాంతాల ద్వారా భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ మార్గమే మనందరికీ శిరోధార్యమని అనంతపురం జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు విబి భాస్కర్‌బాబు తెలియజేశారు. గాంధీ జయంతి సందర్భంగా స్థానిక తాడిపత్రి బస్టాండ్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పలువురు బిసి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. 1869 అక్టోబర్2న గుజరాత్‌లోని పోరుబందర్ గ్రామంలో కరంచంద్, పుత్లిబాయ్ దంపతులకు గాంధీ జన్మించారన్నారు. దేశ ప్రగతికి-ప్రపంచ శాంతికై కృషి చేయాలన్నారని తెలిపారు. 1948 జనవరి 30న నాథూరామ్ గాడ్సేచే హత్య గావింపబడటం, భారతీయులందరినీ శోకసంద్రంలో ముంచేసిందన్నారు. ఆ మహనీయుని త్యాగాలను నిరంతరం స్మరించుకుంటూ వారి ఆశయాల లక్ష్య సాధనకు కృషి చేయడమే బాపూజీకి నిజమైన ఘనమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేంద్రగౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డికె రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కేశవ్‌కుమార్, యువజన విభాగం అధ్యక్షుడు మనోజ్‌కుమార్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి శాంతియుతమే మార్గం

- ఘనంగా జాతతిపి మహాత్మాగాంధీ జయంతోత్సవాలు

గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎంపిడిఓ ప్రభాకర్

గాంధీ విగ్రహం ముందు నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్యులు

పామిడి, అక్టోబర్ 02 ప్రభాతవార్త

ఎలాంటి సమస్యలైనా శాంతియుతమే మార్గమని ఉద్భోదించిన మహోన్నతుడు జాతిపిత మహాత్మాగాందీ అని తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, ఎంపిడిఓ ప్రభాకర్ కొనియాడారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతోత్సవాలను పురష్కరించుకుని బుదవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మి నారాయణరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ప్రభాకర్ ఆయన చిత్రపటాలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగానే సమస్యలను పరిష్కరించుకోవాలని ఎవరుకూడా ఎలాంటి రాగద్వేషాలకు పోకుండా, చెడు మార్గాన పయనించకుండా సామరస్యంగా ఉండాలంటూ ప్రభోదించిన మహాత్మాగాంధీ బ్రిటీష్ పాలనలో శాంతిమార్గం ద్వార దీక్షను చేపట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయటం జరిగిందన్నారు. ఇదిలావుండగా వివిధ కార్యాలయాల్లో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించగా ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం నుండి మహాత్మాగాంధీ చిత్రపటంతో ర్యాలీని నిర్వహించిన ఆర్యవైశ్యులు గ్రామపం చాయతీ, బిసిసి రోడ్డులోని ఆయన విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించి సత్యాగ్రహమే పోరాట శక్తిగా నిరూపించిన జాతిపిత మహాత్మాగాందీ మహోన్నతుడని తెలియజేశారు.

ఈఓఆర్‌డి శశికళ అందించిన సేవలు మరువలేనివి

- ఈఓఆర్‌డి శశికళ, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్‌కు ఘనసన్మానం

ఈఓఆర్‌డి శశికళను సన్మానిస్తున్న దృశ్యం

పామిడి, అక్టోబర్ 02 ప్రభాతవార్త

ఈఓఆర్‌డిగా శశికళ సుదీర్ఘకాలం ఇక్కడ అందించిన సేవలు మరువలేనివని టిడిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి కొనియాడారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు పామి డి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు బదిలీపై వెళ్తున్న ఈఓఆర్‌డి శశికళ, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్‌ను బుదవారం టిడిపి శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బొల్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు పదోన్నతులు, బదిలీలు సర్వసాధారణమే అని నిబద్ధతతో ముం దుకెళ్తున్న ఈఓఆర్‌డి శశికళ, గ్రామపం చాయతీ కార్యదర్శి చంద్రశే ఖర్‌లు బదిలీపై వెళ్తూ ఇక్కడ విధుల నుండి రిలీవ్ అవుతుండటం బాధాకరం వారి రువురూ భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. బది లీపై వెళ్తున్న ఈఓఆర్‌డి శశికళ, గ్రామపం చాయతీ కార్యదర్శి చంద్రశేఖ ర్‌లు మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా పామిడితో మాకు ప్రత్యేక అనుబందం ఏర్పడిం దని ఈక్రమంలో అదికారులు, ప్రజాప్రతినిధులు అందించిన సహ కారం మ రువలేనిదని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు వెల్లడించారు. ఈకార్యక్రమంలో నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, నాయ కులు కుమార్, రాజేంద్ర, రంగనాయకులు, ఓబుళకృష్ణ తదితరులు పాల్గొనా న్నారు.

##

04ATP02_04ATP02.qxd 02-10-2024 PM 11:14 Page 1

ప్రపంచానికి సత్యం, అహింస మార్గాలను చూపిన మహనీయుడు మహాత్మాగాంధీ - గాంధీ జయంతి వేడుకల్లో కందికుంట

కదిరి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

ప్రపంచానికి సత్యం, అహింస మార్గాన్ని చూపిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక టవర్‌క్లాక్ సమీపంలో రాణిపేట స్కూలులో గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, బిజెపి మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథి ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు గాంధీ త్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. దేశ ప్రజలు అందరినీ ఏకతాటిపైకి తెచ్చి అహింసతో దేశానికి స్వతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ ఎంతో కృషి చేశారన్నారు. అహింసతో ఏదైనా సాధించవచ్చని నిరూపించారన్నారు. జాతి పితగా అందరూ గౌరవించే స్థానానికి ఎదిగారంటే నమ్మిన సత్యం, అహింస సిద్ధాంతాలు సహాయ నిరాకరణ, సత్యగ్రహం లాంటి ఆయుధాలే కారణం అని కొనియాడారు. ఎప్పుడూ తాను నమ్మిన సత్యం అహింస సిద్ధాంతాలను మహాత్మా గాంధీ వీడలేదన్నారు. తాను చిన్నప్పటి నుంచి గాంధీ విగ్రహాన్ని పాఠశాలలో ఉందని త్వరలోనే జాతీయ రహదారిపై విగ్రహ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి నాయకులు బావుద్దీన్, కౌన్సిలర్లు రంగారెడ్డి, ఎంఎన్. ఫయాజ్, అల్ఫా ముస్తఫా, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

జనసేన పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

జనసేన పార్టీ ఆధ్వర్యంలో.. గాంధీ జయంతి సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ విగ్రహానికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ బైరవ ప్రసా ద్ మాట్లాడుతూ.. గాంధీ చెప్పిన గ్రామ స్వరాజ్య స్థాపన లక్ష్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీ రాజ్‌ను తీసుకుని ఆయన ఆశయ సాధనలో భాగంగా పంచాయితీలు బలోపేతం చేయడానికి ప్రయత్నం చేస్తున్నార న్నారు. గత ప్రభుత్వంలో పంచాయితీలకు వచ్చే నిధులను లాక్కొని నిర్వీరామం చేశారని ప్రస్తుతం కేంద్రం నిధులను నేరుగా పంచాయి తీల ఖాతాల్లోని విడుదల చేశారన్నారు. గత నెలలో విజయవాడ ప్రాంతంలో వరదలతో నష్టపోయిన 400 పంచాయితీలకు తన సొంత డబ్బులు రూ. 4కోట్లు ఇచ్చిన ఘనత పవన్ కళ్యాణ్‌ది అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్య క్షులు చలపతి, రవికుమార్, జయ వర్ధన్, గవ్వల శ్రీనివాసులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని వీడి మతతత్వ రాజకీయాలా..?

- అప్రజాస్వామితంగా కూటమి నేతల విధానాలు - గాంధీ మార్గం నిత్యం ఆచరణీయం - వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, అక్టోబర్ 2 ప్రభాతవార్త

రాష్ట్రంలో సంక్షేమాన్ని వీడి మతతత్వ రాజకీయాలకు తెరలేపుతూ అప్రజాస్వామికంగా కూటమి నేతలు వ్యవ హరిస్తున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనం త వెంకటరామిరెడ్డి విమర్శించారు. మహాత్మా గాంధీ జయంతి, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిలను పురస్కరించుకుని జిల్లా వైసీపీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా టవర్‌క్లాక్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి సైతం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వైసీపీ జిల్లా ధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. మహాత్ముని జీవితం నిత్యం ఆచరణీయమన్నారు. అహింస శాంతి ప్రేమ తత్వాతలతో బ్రిటీష్ వారిని ఎదురించి స్వాతంత్ర్య సాధనలో మహాత్ముని పాత్ర ఎంతో కీలకమన్నారు. అదే విధంగా జై కిసాన్‌నినా దంతో లాల్ బహదూర్ శాస్త్రి దేశాన్ని సంఘటితం చేశారన్నారు. మహనీయుని బాటలో నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 100 రోజుల్లోనే గ్రామ స్వరాజ్య స్థాపనకు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల ముంగిటకే సేవలు అందించారన్నారు. అయితే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంద రోజుల్లో ఏ ఒక్క ప్రజా సంక్షేమ కార్యక్రమాన్ని అమలు చేయకపోగా గాంధీ జయంతి ముందు రోజు మద్యం షాపులను తీసుకొస్తూ జీవో విడుదలచే శారని విమర్శించారు. అంతేకాకుండా పేదలకు మద్యం ద్వారా లబ్ది చేకూరకపోగా తక్కువ ధరకే మద్యం అం దిస్తామంటూ వారిని మద్యానికి బానిసలు చేసేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కూటమి నేతలు రాష్ట్రంలో అభివృద్ధిని పట్టించు కోవ డం లేదని పేదల సంక్షేమం, అభివృద్ధిని పూర్తి గా విస్మరించారని ఆరోపిం చారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ నేతలు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చింతా సోమశేఖర్‌రెడ్డి, కెవి.రమణ, మీసాల రంగన్న, అశ్వర్థనాయక్, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, చింతకుంట మధు, శివారెడ్డి, శ్రీనివాసులుతోపాటు కార్పోరేటర్లు లాలూ, బాలాం జినేయులు, రహంతుల్లా, శ్రీనివాసులు, మహిళా నేతలు కృష్ణవేణి, భూమిరెడ్డి జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న అనంత

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణపై ఎన్‌డిఎ కూటమి పార్టీలు స్పష్టమైన వైకరి తెలపాలి

- ప్రజా ప్రతినిధులు వారి ద్వంద వైఖరి విడనాడకపోతే ఇళ్లను ముట్టడిస్తాం

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి నాగేంద్ర, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి సురేష్‌లు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పోరాట సమన్వయ సమితి పిలుపులో భాగంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయానలి కలెక్టరేట్ ముందు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్షలు ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, అధ్యక్షతన జరిగింది. అంతకు ముందు మహాత్మా గాంధీ చిత్రపటానికి విశాఖ ఉక్కు పోరాట సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ రాజారెడ్డి పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..32 మంది ప్రాణత్యాగాలతో సాధిం చుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను బిజెపి ప్రభుత్వం అడ్డదారిలో చేస్తున్న ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలన్నారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయి స్వామి, ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర ఇశ నాగరాజు, ఎఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు వేమన, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు, ప్రధాన కార్యదర ఇశ విష్ణువర్ధన్, బిసి విద్యార్థి యువజన సంగాల అధ్యక్షులు కేశవ, మనోజ్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

శాంతి, అహింసలే అస్త్రాలుగా అలుపెరుగని యోధుడు మహాత్మాగాంధీ

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 02, ప్రభాతవార్త ప్రతినిధి:

సత్యం, అహింసలనే అస్త్రాలుగా చేసుకొని దేశానికి స్వాత ంత్రాన్ని సమూపార్జించిన అలుపెరగని యోధుడిగా జాతిపిత మహాత్మాగాంధీ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. బుధవారం మహాత్మాగాంధీ, మాజీమధ్రాని దివంగత లాల్ బహదూర్ శాస్త్రి జయంతులను పురస్కరించుకొని స్థానిక కలెక్టరేట్ నందు వారి చిత్రపటాలకు జిల్లా కలెక్టర్‌తో పాటు, సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్‌ఓ కొండయ్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి గాంధీజీ ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ప్రధానంగా సత్యం, అహింసలనే ఆయుధాలుగా చేసుకొని ఇంత పెద్ద సువిశాల దేశానికి స్వాతంత్ర్యాన్ని సమూపార్జించడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీ యుడు మహాత్మాగాంధీ అన్ని కొనియాడారు. జాతి పిత మహాత్మా గాంధీని స్పూ ర్తిగా తీసుకొని ప్రతి పౌరుడు తమ ఇంటి పరిసరాల నుపరిశుభ్రంగా ఉంచుకు నేలా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ వెంకటనారాయణ, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతున్నాం

స్వచ్ఛతా మే జన్ భాగీధారి అంశములో జిల్లాకు రాష్ట్ర స్థాయి అవార్డు.- స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్.

అనంతపురం రూరల్,అక్టోబర్02ప్రభాతవార్త:

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని సెయింట్ ఆన్స్ పబ్లిక్ స్కూల్ స్వేచ్ఛత హీ సేవా జిల్లా స్థాయి కార్యక్రమం అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్,ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపిలు బి.కే పార్థసారథీ,అంభికా లక్ష్మినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు వారాల నుంచి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో అందరూ చిత్తశుద్ధితో పాల్గొనడంతో జిల్లాకు స్వచ్ఛత మే జన్ భాగీ ధారీ అంటే పారిశుద్ధ్యంలో ప్రజల యొక్క భాగస్వా మ్యంలో మొట్టమొదటీ స్థానం రావడం చాలా గర్వకారణమన్నారు.జిల్లా ప్రజలకు,ప్రజాప్రతినిధులకు,స్వచ్ఛంద సంస్థలకు అందరికి ఆ అవార్డుని అంకితం చేస్తున్నామన్నారు.155 సంవత్సరాల ముందు ఇదే రోజున మన దేశంలో ఒక మహానుభావుడు జన్మించాలడని అతను భారతదేశ గతనే మార్చేశాడని దేశానికి అసింహ, సత్యగ్రహాలతో ప్రపంచ నాయకత్వాన్ని సాధించేందుకు మార్గ నిర్దేశం చేశారన్నారు.అతనే జాతిపిత మహత్మా గాంధీ అన్నారు.ఆయన జయంతి రోజున స్వచ్ఛతా హీ సేవా ముగింపు కార్యక్ర మాన్ని నిర్వహిం చుకుం టున్నామని స్వచ్ఛత,పరిశుభ్రత భావనలను మనం అనునిత్యం కలిగి ఉండాలన్నారు.మహాత్మాగాంధీ,నరేంద్రమోడీ ఆశయాలను పాటిద్దామన్నారు. ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ మనందరినీ ఐక్యమత్యం చేస్తూ భవిష్యత్ కోసం స్వచ్ఛతా భారత్ నిర్మించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, స్వచ్ఛ ఆంధ్ర నిర్మాంచు కోవాలని సిఎం నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పాటుపడుతు న్నారన్నారు.స్వచ్ఛత కార్యక్రమాలు ప్రతినిత్యం పాటిస్తూ మన ప్రాంతాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.2047 నాటికి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి చేసున్న సందర్భంగా రాష్ట్రాన్ని దేశాన్ని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎంపి బి.కే పార్థసారథీ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సిఎం అయిన తరువాత మొట్ట మొదటీ సారిగా స్వచ్ఛాంధ్రప్రదేశ్ అని నామకరణం చేసి అన్ని ప్రాం తాలు,మున్సి నాలిటీ లు,గ్రామ పంచాయితీలు, నీరు స్వచ్ఛంగా ఉండాలని కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుం దన్నారు. గాంధీ అడుగుజాడ ల్లో మనం నడిచి ఆయన కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కృషి చేయాలని,గ్రామ స్వరాజ్యం సాధించడమే తమ లక్ష్యమన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గ్రామీణ ప్రాం తాల్లో నీరు రాక ప్రజలు ఇబ్బందు లుపడుతున్నారని సత్యసాయి తాగునీరు ఇవ్వాలని కోరారు.రూరల్ మండ లం చాలా పెద్ద మండలం మని ఈ మండలంలో పలు సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని పరిష్కరిం చాలన్నారు. విద్యార్థులంతా బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగస్తులు కావాలన్నారు.ఈ ప్రాంతానికి,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.పారిశుద్ధ్య కార్యక్రమాలు విస ఋతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను వారు సన్మానించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఆఓ ఓబుళమ్మ, వివిధ శాఖల అధికారులు,తహశీల్దార్ మోహన్ కుమార్,ఎంపిడిఓ పుల్లయ్య, పంచాయి తీకార్యదర్శులుముత్యాలరెడ్డి, అశోక్ బాబు, మహేశ్వరరెడ్డి, హిద యతు ల్లా,మహమ్మద్‌రఫి, సర్దార్‌వలి, నరసింహారెడ్డి, మల్లికార్జునరెడ్డి, సర్పంచుల,ఎంపటిసిలు,మండల కన్వీనర్లు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు,స్టోర్ డీలర్లు,టిడిపి,జనసేన నాయకు లు,కార్య కర్తలు, సచివాలయ ఉద్యోగులు,పరిశుద్ధ్య కార్మికులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతూ డాక్టర్ కలెక్టర్ వినోద్‌కుమార్.

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం.

ఈ స్థలం మాది...మీ కార్యాలయాన్ని ఖాళీ చేయండి...!

కలెక్టర్ అనుమతితో సమగ్రశిక్ష ఏపీసీకి లెటర్ ఇచ్చిన ఏస్సీ కార్పొరేషన్ ఈడీ - ఆ పది భవనాలు పరిశ్రమల సముదాయము కోసమని బోర్డు రాసిన వైనం - అప్పటి పీవో దశరథరామయ్య ఏకపక్ష నిర్ణయంతోనే ఆ పరిస్థితి - ఎటు వెళ్లాలో దిక్కుతోచని స్థితిలో సమగ్రశిక్ష ఉద్యోగులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన భవనాల్లో ఉన్న సమగ్రశిక్ష జిల్లా కార్యాలయాన్ని ఖాళీ చేయాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సమగ్రశిక్ష ఏపీసీకి లెటర్ అందజేశారు. అంతే కాకుండా అక్కడ ఉన్న పది భవనాలను పరిశ్రమల సముదాయము కోసం అని బోర్డు కూడా రాయడం జరిగింది. దీంతో ఉద్యోగులకు ఎటు వెళ్లాలో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు.

అనంతపురం జిల్లా సమగ్రశిక్ష కార్యాలయం గతంలో జిల్లా కేంద్రంలోని విద్యుత్‌నగర్ సర్కిల్‌లోని ఓ భవనంలో అద్దెకు ఉండేది. అప్పుడు ఆ భవానికి అద్దె దాదాపు రూ.80 వేలు ఉండేది. అయితే అప్పటి పీవో ఎస్కేయూ ప్రొఫెసర్ డా.దశరథ రామయ్య అప్పటి జిల్లా కలెక్టర్ అనుమతితో నగర శివారు టివి టవర్ పక్కన ఎస్సీ కార్పోరేషన్‌కు సంబంధించిన స్థలంలో ఉన్న పది భవనాలకు దాదాపు రూ.20 లక్షలతో మరమత్తులు చేసి అక్కడికి జిల్లా కార్యాలయాన్ని తరలించారు. అయితే అప్పుడు ఎస్సీ కార్పొరేషన్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదని, కేవలం అప్పటి జిల్లా కలెక్టర్‌తో మాత్రమే అనుమతి తీసుకున్నట్లు సమాచారం. అంతే కాకుండా గతంలో జిల్లా కేంద్రంలో అందరికీ అందుబాటులో ఉన్న జిల్లా కార్యాలయాన్ని నగర శివారుకు మార్పు చేయడం వలన ఉద్యోగులు, ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఆ భవనాల మరుమత్తులకు ఖర్చు చేసిన డబ్బుతో ప్రతి నెల అద్దె చెల్లిస్తూ వచ్చింటే ప్రస్తుతం జిల్లా కార్యాలయంకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిందేవి కాదు. కానీ అప్పటి పీవో తన ఏకపక్ష నిర్ణయం వలన ప్రస్తుతం జిల్లా సమగ్రశిక్ష కార్యాలయాన్ని ఖాళీ చేయాలని గత నెల 12న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తన సిబ్బందితో అక్కడికి వచ్చి ఏపీసీకి లెటర్ అందజేశారు. అంతే కాకుండా అక్కడ ఉన్న పది భవనాలు పరిశ్రమల సముదాయము, ఈ స్థలం ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించినది అని బోర్డు కూడా రాయడం జరిగింది. దీంతో సమగ్రశిక్ష అధికారులు, ఉద్యోగులు ఎటు వెళ్లాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌కు, సమగ్రశిక్షకు జిల్లా కలెక్టర్ ఛైర్మెన్. అయితే ఈ పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే.

సమగ్రశిక్ష కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ బోర్డు

కార్యాలయం ఖాళీ చేయాలని ఏపీసీకి ఈడీ ఇచ్చిన లెటర్

ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య

సమగ్రశిక్ష ఏపీసీ నాగరాజు

ఖాళీ చేయాలని లెటర్ ఇచ్చాము ః ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య : ప్రస్తుతం సమగ్రశిక్ష జిల్లా కార్యాలయం ఉన్న భవనాలు ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించినవి. ఆ భవనాలను స్వాధీనం చేసుకోవాలని గతంలో జరిగిన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు కోరారు. అప్పుడు జిల్లా కలెక్టర్ కూడా ఖాళీ చేయాలని లెటర్ పెట్టాలని తమకు చెప్పడంతోనే సమగ్రశిక్ష ఏపీసీకి లెటర్ అందజేశాము. ఆ లెటర్‌కు ఏపీసీ ఎలాంటి సమాధానం ఇస్తారో చూసి ఆ విధంగా ముందుకెళ్తాము.

జిల్లా కలెక్టర్ చెబితేనే ఖాళీ చేస్తాం ః సమగ్రశిక్ష ఏపీసీ నాగరాజు : ప్రస్తుతం ఉన్న సమగ్రశిక్ష జిల్లా కార్యాలయాన్ని అక్కడ నుంచి ఖాళీ చేయాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తమకు లెటర్ ఇచ్చారు. మాకు జిల్లా కలెక్టర్ బాస్ కాబట్టి, మా బాస్ చెబితేనే మేము ఖాళీ చేస్తాము. అంతే కానీ ఈడీ చెబితే ఖాళీ చేయము.

గాంధీజీ స్ఫూర్తితో ప్రభుత్వ పాలన సాగుతోంది

రాష్ట్ర అభివృద్ధితో పాటు స్వచ్ఛతకు ప్రధాన్యత. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత.

అనంతపురం రూరల్, అక్టోబర్ 02 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్ర అభివృద్ధికి ఎంత ప్రధాన్యత ఇస్తూన్నామో అంతే ప్రధాన్యత స్వేచ్ఛతకు ఇస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. బుధవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని సెయింట్ ఆన్స్ పబ్లిక్ స్కూల్ స్వేచ్ఛత హీ సేవా జిల్లా స్థాయి కార్యక్రమం అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్,ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపిలు బి.కే పార్థసారథీ, అంభికా లక్ష్మినారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రధాని అయిన తరువాత దేశాన్ని స్వచ్ఛతగా ఉంచేందుకు స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని తీసుకోచ్చారన్నారు. ఈ కార్యక్రమాని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. సెప్టెంబర్ 17 నుంచి రాష్ట్ర,జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ స్వేచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో జిల్లాకు ప్రథమ స్థానం రావడంలో కలెక్టర్ కృషితో పాటు ప్రతి ఒకరి భాగస్వామ్యంతోనే సాధ్యమైందన్నారు.రాష్ట్రం భాగుండాలంటే గ్రామాల్లోని ప్రతి ఇల్లు,వీధులు పరిశుభ్రత ముఖ్యమ న్నారు.మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛత వైపు అడుగులు వేయాలన్నారు.గాంధీజీ స్ఫూర్తితో సిఎం నారా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తూరన్నారు.గాంధీ కలల కన్న విధంగా గ్రామ స్వరాజ్యం కోసం కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తోందన్నారు.అనంతరం క్లాప్ మిత్రలను,కార్మికులను శాలువా,పూలమా లతో సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మోహన్‌కుమార్,ఎంపిడిఓ పుల్లయ్య,పంచాయితీ కార్యదర్శులు ముత్యాలండ్డి, అశోక్‌బాబు, మహేశ్వ రరెడ్డి,హిద యతుల్లా, మహమ్మద్‌రఫి, సర్దార్ వలి, నరసింహారెడ్డి, మల్లికార్జునరెడ్డి, సర్పంచుల,ఎంపటిసిలు, మండల కన్వీనర్లు,వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు,స్టోర్ డీలర్లు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు,పరిశుద్ధ్య కార్మికులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత

కార్మికులను సన్మానించిన దృశ్యం.

ప్రతి గ్రామాన్ని స్వచ్ఛత గ్రామంగా తీర్చిదిద్దుదాం

- జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా , అక్టోబర్ 02, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రతి పౌరుడూ ఒక సంకల్పం తీసుకొని ప్రతి గ్రామాన్ని స్వచ్ఛత గ్రామంగా తీర్చిదిద్దుదామని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని కప్పల బండ గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణంలో స్వచ్ఛత హీ సేవ ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సెప్టెంబర్ 17వ తేది నుండి అక్టోబర్ 02వ తేదివరకు స్వచ్ఛతహీ సేవ కార్యక్రమాలను వివిధ దశలలో నిర్వ హించారు. దివంగత మహాత్మా గాంధీజీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతిలను పురస్కరించుకొని వారిచిత్రపటాలకు కలెక్టర్‌తో పాటు ఇన్‌చార్జ్ పంచాయతీరాజ్ అధికారిణి శివకుమారి, మండల ప్రత్యేక అధికారి శుభదాస్ తదితర అధికారులతో కలసి ఘనంగా నివాళులర్పించారు. అనంత రంకలెక్టర్ మాట్లాడుతూ, పరిసరాలను ఆరోగ్యంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం పొందవచ్చన్నారు. స్వచ్ఛతాహీ సేవ కార్యక్ర మంలో 3ప్రధాన అంశాలు ఉన్నాయని, అవి 1.స్వచ్ఛత కి భాగి, 2.సంపూ్ణ స్వచ్ఛతతో పాటు స్వచ్ఛత లచ్చిత్ ఏకాయి 3. సఫాయి మిత్ర సురక్ష శిబిర్ కార్యక్రమాలు న్విహించడం జరిగిందన్నారు. సుమారు 2 వేల మంది క్లబ్ మిత్రులకు, వారి కుటుంబాలకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గత 16 రోజులుగా జిల్లా వ్యాప్తంగా పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, కళాశాలలు, పాఠశాలల విద్యార్థులతో అవగాహన ర్యాలీలు, మానవహారాలు ఏర్పాటు చేయడం జరిగి ందన్నారు. ప్రజా ప్రతినిధులను ఎంత గౌరవిస్తున్నామో, సఫాయి మిత్రు లనుకూడా అంతే గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికు లను కలెక్టర్ దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెంకటరమణారెడ్డి, తహశల్దార్ అనుపమ, శ్రీరామ్ రెడ్డి, చంద్ర శేఖర్, ఎంపిడిఓ అశోక్‌కుమార్ రెడ్డి, సర్పంచ్ పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

పారిశుద్ధ్య కార్మికులను సత్కరించిన దృశ్యం

వరద బాధితులకు అండగా ఎన్టీఆర్ భరోసా పింఛన్‌దారులు

శింగనమల, అక్టోబర్ 2 ప